# ప్రేమ పొందదగని వారిని సమీపించుట

## మార్కు 5:1-20, పరిశీలన

కొన్ని సంవత్సరాల క్రిందట, “సమీపించి ఒకని తాకు” అనే నినాదాన్ని (స్లోగన్) ఒక టెలిఫోన్ కంపెనీ టెలివిజన్ ద్వారా ప్రచురం చేసింది.[1] దాని ఉద్దేశమేమంటే ఫోను కాల్ కొరకు ఎవరో ఎదురు చూస్తున్నట్టును, యింకోకరు అలాటి దానిచే కలుపబడు తున్నట్టును సూచించడమే. నా ఫోను బిల్లునుబట్టి, “మేమువెళ్లి అనేకమంది జనులను సంధింప” వచ్చునని మా యింటివారు అనుకుంటారు.

ఇతరులను సమీపించి లేక వారికి చేరువ కావాలన్నది క్రొత్త భావన ఏమి కాదు. అలా “చేరువ కావాలనుకున్న” వారందరిలో మహా ఘనుడు యేసు క్రీస్తు. తాను ఎక్కడికి వెళ్లినా రోగులను, గుడ్డివారిని, కుంటివారిని, బాధల్లో ఉన్నవారిని, పాపులను ఆయన సంధిస్తూనే ఉన్నాడు - ఆయన సంధించినవారు మరెన్నడు అలాగే ఉండలేదు.[2] సంఘములో మనము యేసును వెంబడించువారమై యుండాలి (1 పేతురు 2:21). ఆయన శిరస్సైయున్నాడు (ఎఫెసీ. 1:21, 22), మనము ఆయన చేతులము, కాళ్లము, పెదవులమై యుండాలి.[3] గ్రేట్ కమిషన్ ప్రకారం (మత్తయి 28:18-20), మన జీవితాలతోను సువార్తతోను మనం ప్రజలను సంధించకుంటే, ప్రభువు సంఘంలా పనిచేయడంలో మనం తప్పిపోయిన వారమై యుంటాం.

మార్కు 5లో, యేసు వెళ్లి ఒక మనిషిని సంధించిన కథ చెప్పబడింది-ఆ మనుష్యుడు నిజంగా ప్రేమింపదగిన వాడు కాడు. మత్తయి యిద్దరు దయ్యం పట్టినవారి సంగతిని వివరిస్తుంది. మార్కు లూకాలైతే వారిలో ముఖ్యమైన వానిని మాత్రమే వర్ణిస్తున్నారు. వీరిద్దరిలో కఠోరమైన వాటిమీద నేను దృష్టిని నిలుపుతున్నాను. ఈ కథలో మనకు ముఖ్యమైన పాఠాలున్నాయి.

### నిజస్థితి (1-5 వచనాలు)

#### నిజమైన సమస్యలు

మన లేఖన భాగం యిలా ఆరంభమౌతుంది:

> వారాసముద్రమునకు అద్దరినున్న గెరాసేనుల దేశమునకు వచ్చిరి. ఆయన దోనె దిగగానే, అపవిత్రాత్మ పట్టినవాడొకడు సమాధులలో నుండి వచ్చి, కెదురుపడెను. వాడు సమాధులలో వాసము చేసెడివాడు, సంకెళ్లతోనైనను ఎవడును వాని బంధింపలేకపోయెను. పలుమారు వాని కాళ్లకును చేతులకును సంకెళ్లు వేసి

> బంధించినను, వాడు ఆ చేతి సంకెళ్ల తెంపి, కాళ్ల సంకెళ్లను తుత్తునియలుగా చేసెను గనుక ఎవడును వానిని సాధుపరచలేక పోయెను. వాడు ఎల్లప్పుడును రాత్రింబగళ్లు సమాధులలోను కొండలలోను కేకలు వేయుచు, తన్ను తాను రాళ్లతో గాయపరచు కొనుచు నుండెను (1–5 వచనాలు).

దృశ్యాన్ని ఒకసారి మనస్సుకు తెచ్చుకో: దీర్ఘంగా విరామంలేని దినాన, చివరికి సాయత్రం వచ్చింది (4:35ఎ). "అద్దరికి పోవుదమని" ఆయన తన శిష్యులతో చెప్పాడు (4:35బి). అంటే, గలిలయ సముద్రపు మరోవైపుకు (4:36; 5:1). జన సమూహాల్లో నుండి దూరంగా ఉండడానికి ఆయన అప్పుడప్పుడు యిలా చేస్తుండేవాడు. వారు తమ ప్రయాణం ప్రారంభింపగా, అలసిపోయిన యేసు నిదురించాడు (4:38). ఈ మార్గంలో భయంకరమైన తుఫాను లేచింది. దానిని ప్రభువు నిమ్మళింపజేశాడు (4:36–41). మన కథ ఆరంభంలో, రమారమి అయిదు మైళ్లు పయనించి – గెరాసేనుల దేశాన్ని చేరుకుంటారు (5:1). ఇది గలిలయ సముద్రానికి తూర్పు భాగంలో ఉంది.

చాలా తక్కువ జనాభాగల ఈ ప్రాంతానికి ప్రభువు విశ్రాంతికై వెళ్లియున్నట్టయితే, ఆయన దానిని పొందలేదు. మన లేఖన భాగం యిలా అంటుంది; "ఆయన దోనె దిగగానే, అపవిత్రాత్మ[4] పట్టిన వాడొకడు సమాధులలో నుండి వచ్చి, ఆయన కెదురు పడెను" (2వ.). Joe Schubert యిలా వ్రాశాడు:

> గలిలయ సముద్రం వైపు కన్పించే ఎత్తయిన కొండబండలు సున్నపు రాళ్లతో కూడినవై యుంటాయి. వాటిలో అనేక గుహలు ఆ సరస్సువైపు చూస్తున్నట్టు ఉంటాయి. ఆ గుహలలో అనేక మృతదేహాలు పాతిపెట్టిన సమాధులున్నాయి. బహు శ్రేష్ఠమైన సమయాల్లో, యిది బహు భయకంపితమైన స్థలమైయుంటుంది. అయితే రాత్రియందు[5] అది బహు ఘోరాకృతిగలదై యుంటుంది. ఆ సమాధులలో నుండి దయ్యము పట్టిన ఒకడు వచ్చాడు ...[6]

ఆ మనుష్యుడు సమాధుల్లో ఎందుకు జీవిస్తున్నాడు? అతడు సమాజంలో నుండి త్రోసివేయబడ్డాడు గనుక ఆ ప్రాంతపు ప్రజలు వానిని గొలుసులతోను సంకెళ్లతోను బంధింపజూచారు కాని ఏవియు అతని బంధించలేకపోయాయి. కడకు, వెళ్లిపొమ్మని వారతని బలవంతపెట్టినట్టున్నారు.

1నుండి 5 వచనాలవరకు గల రూపచిత్రం నీ మనస్సులో ఉందా? యేసు ఆ పడవలోనుండి వెలుపలికి వచ్చిన తోడనే, చీకటిలోనుండి వెర్రిపట్టిన వానిలా ఉండే మనిషి ప్రత్యక్షమయ్యాడు. వాడు వస్త్రహీనుడై అసహ్యంగా ఉన్నాడు. తనను తాను రాళ్లతో పొడుచుకొనడం వలన దేహం గాయాలతో నిండియుంది. అతని జుట్టు హద్దుతప్పి ఉంది, అతని కండ్లు క్రూరంగా ఉన్నాయి. ప్రభువు అతని సంధింపవలసిన అవసరతలో అతడున్నాడు. క్రీస్తు వానిని సంధించ నిష్టపడతాడో లేదో యిది ఒక పరీక్షగా నిలిచియుంది.

**ఊహించదగిన సాకులు**

ఈ అవసరతకు క్రీస్తు ఎలా స్పందించియుండవచ్చునో ఆలోచించు

(1) "నేను చాల అలసియున్నాను. ఇప్పటికే చాల ఆలస్యమయ్యింది. బహు కష్టతరమైన దినం గడిపాను" అని ఆయన చెప్పియుండవచ్చు. ఆలాటి దినాన్ని ఆయన అనుభవించియున్నాడు. అలసిపోవడమంటే ఏమో మనకు తెలుసు. మన పొరుగువారితో సమానంగా ఉండాలని అనేకులు ప్రయత్నిస్తారు.[7] అప్పులు కట్టడానికే కొందరు ఎక్కువ సమయం పని చేస్తుంటారు. అనేక కుటుంబాల్లో తల్లి యింటికి దూరంగా ఉండి పని చేస్తుంటుంది. అందువలన, దినపు పని ముగిసినతోడనే, మన సమయము, శక్తి అయిపోతాయి. ఇతరులను కలుసుకొడానికి ఏ కొంచెమో మిగిలిపోతుంది; మన విరామం లేని కార్యకలాపాల్లో సంఘపు పనికి సమయమే ఉండదు.

(2) "ఇది నా బాధ్యత కాదు" అని ఆయన చెప్పియుండవచ్చు. ఈ ప్రాంతంలో అతని కుటుంబముంది. (మార్కు 5:19; లూకా 8:39 చూడు). "అది వారి బాధ్యత. నేను గలిలయలో కష్టించి పని చేస్తూ యిక్కడికి కొంచెం విశ్రాంతి కొరకు వచ్చాను. అతన్ని గూర్చి ఎవరో ఆలోచింపనియ్యి!" అని ఆయన అని యుండవచ్చు. మన సమాజంలోని అతి ముఖ్యమైన లోటేమంటే వ్యక్తిగతమైన బాధ్యత ఫీలయ్యే వారు లేకపోవడం.[8] సంఘపు అవసరతలలో అతిపెద్దది వ్యక్తిగతమైన బాధ్యత వహించడం.[9]

(3) "మార్పు చెందడానికి యితడు సరియైన వ్యక్తి కాదు" అని ఆయన అనవచ్చు. సువార్తయందు ఆసక్తిగల ప్రజలను కనుగొనడానికి మన సమాజంలోని యింటింటిని దర్శించ తీర్మానించుకున్నామనకో. ఇలా యిద్దరు పనివారు ఆ వీధిగుండా వెళ్లుతున్నప్పుడు, మార్కు 5లో వర్ణింపబడిన వంటివాడొకడు చీకటిలోనుండి పొడుచుకొని వచ్చాడను కుందాం. ఉపదేశించడానికి అతడు తగినవాడని ఆ యిద్దరు పనివారు తిరిగి వచ్చి రిపోర్టు యివ్వరని నేను నీకు అభయమిస్తున్నాను! సత్యం నేర్చుకొనడానికి ఆసక్తి కనుపరచే-నీవంటి నావంటివారు కావాలని మనలో అనేకులం తలంచుతాం. ఈ మనిషిలా సమస్యల గుట్టతో ఉన్నవారితో మనం చదవడానికి యిష్టపడం.

(4) "ఇందులో యిబ్బంది ఉందని నీకు తెలియదా? నేను అతనికి సహాయం చేయ ప్రయత్నించితే, అది ఏ ఉపకారం లేక మంచి జరుగకపోవచ్చు. దానితో ప్రజలు నా విషయమై చింతచేయవచ్చు" అని ఆయన చెప్పియుండవచ్చు. ఇతరులతో సమీపించ డంలో ఉండే రిస్క్ ఏమంటే – నీ చేయి విసరి కొట్టబడవచ్చు! మన స్నేహితులు లేక పొరుగువారు మనతో స్నేహంగా లేక మంచిగా ఉండడం మానివేస్తారని వారితో దేవుని వాక్యము పంచుకొనక పోవడం వాస్తవమా? దయ్యము పట్టిన వానిని సంధించి నందుకు అభినందించేదానికి బదులు, వారిని ఆ దేశాన్ని వదలి పొమ్మని గెరాసేను వారు క్రీస్తును వేడుకొన్నట్టు మనం చూడబోతాం (మార్కు 5:17).

**నిజమైన అక్కర**

నేను చెప్పిన ప్రతిసాకు ప్రభువు యిచ్చియుండవచ్చుగాని ఆయన అలా చేయలేదు. ఈ మనుష్యుడు ప్రాతినిధ్యమిచ్చే ప్రతి సహజమైన ఆటంకాన్ని జయించడానికి ఆయనకు సాధ్యపరచినదేది? ప్రజలకొరకు ఆయనకున్న ప్రేమయే. క్రీస్తు ప్రజలయెడల ప్రేమగల వాడైయున్నాడు. ఆయన జనులను లక్ష్యపెట్టాడు. ఆయనకు అవసరమైన ఒకడు యిక్కడ

ఉన్నాడు. అయినను, ఆ మనిషి ప్రేమింపబడనివాడు, ప్రేమకు అపాత్రుడు. అతని బ్రదుకు అదుపు తప్పింది. అతడు తనను తానే గాయపరచుకునేవాడు, ఆత్మహత్యకు కూడా పాల్పడియుండవచ్చు. అయినా, అవసరతలు కలిగిన వ్యక్తి అతడు. ప్రభువు బహుగా అలసి ఉన్నప్పటికినీ, ఆ మనుష్యుడు రోతగా కన్పించినా, ఒక వేళ యితరులు అతని విషయమై తగిన విధంగా బాధ్యత వహించకపోయినా, క్రీస్తు శ్రమ తీసికొని అతని సంధించాడు.

## ప్రత్యుత్తరం (6-16 వచనాలు)

**క్రీస్తు యొక్క బలం**

మనం చదివేది కొనసాగించుదాం: "వాడు దూరమునుండి యేసును చూచి, పరుగెత్తికొనివచ్చి, ఆయనకు నమస్కారముచేసి – యేసూ, సర్వోన్నతుడైన దేవుని కుమారుడా, నాతో నీకేమి?" (6, 7ఎ వచనాలు) "దయ్యములును నమ్మి వణకు చున్నవని" యాకోబు 2:19 నొక్కి పలుకుతుంది.

ఈ పలుకులు దయ్యం పట్టినవాని నోటనుండి వచ్చాయి: "నన్ను బాధపరచుకుమని దేవుని పేరట నీకు ఆనబెట్టుచున్నానని బిగ్గరగా కేకలు వేసెను" (7బి వ.). ఈ ప్రతిపాదన బహువింతగా ఉంది. ఆయన వానిని బాగుచేయ సమీపించితే – నన్ను బాధింపవద్దనేది వింతే – గదా అయితే అది ఆ మనిషి పలికింది కాదు. తప్పక అవి ఆ దయ్యపు మాటలే అయ్యుండాలి.

మత్తయి వర్ణన ప్రకారం, "కాలము రాకమునుపే మమ్మును బాధించుటకు ఇక్కడికి వచ్చితివా?" అని వారు అడిగారు (మత్తయి 8:29). దయ్యపు సమూహమంతయు తీర్చబడి, తమ యజమానితో పాటు అగ్నిగుండములో పడవేయబడే కాలము వస్తుంది (2 పేతురు 2:4; ప్రకటన 19:20; 20:10 చూడు). తమ గతిని గూర్చి దయ్యాలు ఎందుకు కలవరపడుతున్నాయో 8వ వచనం తెలుపుతుంది: "ఎందుకనగా ఆయన – అపవిత్రాత్మ, యీ మనుష్యుని విడిచి పొమ్మని వానితో చెప్పెను."

ఆయన – నీ పేరేమని వాని నడుగగా వాడు – "నా పేరు సేన, యేలయనగా మేము అనేకులమని చెప్పి ..." (9 వ.). సేన అంటే రమారమి 6000 రోమా సైనికుల దండు విభాగమైయుంది. ఆరు వేల దయ్యాలు తప్పక అతనియందు ఉండనవసరం లేదు. కాని ఆ పదం అసంఖ్యాకులైన దయ్యాలు తనలో ఉన్నాయని సూచిస్తుంది. (త్వరలోనే, అవి (2000) రెండువేల పందులలోనికి వెళ్లనై యున్నాయి. [13 వ.]).

"నా పేరు సేన" అని ఏక వచనంలో ఆ మనుష్యుడు ఉపయోగించినట్టు గమనించు. తరువాత అతడు బహు వచనాన్ని వినియోగించాడు: "యేలయనగా మేము అనేకులము" దయ్యపు శక్తులచే వశపరచబడియున్న మనిషి యొక్క దేహము, మనస్సు ఎంత తికమకగా ఉంటుందో నేను ఊహించలేను. ఆ మనిషిని వెర్రి యెక్కించినట్టు అవి చేసియుండవచ్చు.[10]

"తమ్మును ఆ దేశములోనుండి తోలివేయవద్దని" అవి ఆయనను మిగుల బతిమాలు

కున్నాయి (10 వ.). "పాతాళములోనికి[11] పోవుటకు తమకు ఆజ్ఞాపింపవద్దని ఆయనను వేడుకొనెను" అని లూకా రాశాడు (లూకా 8:31). "పాతాళమనేది" దయ్యములకు సహజ నిలయం.[12] ఆ స్థలానికి వెళ్లనియ్యవద్దని ప్రభువును అవి బతిమాలుకున్నాయి – ఎలాగైనా వెళ్లకతప్పదుగాని, కొద్దికాలం అవి తమ కార్యకలాపాలను జరిగించుకొనడానికి సెలవిమ్మని బతిమాలుకున్నాయి.

"అక్కడ కొండదగ్గర పందుల పెద్ద మంద మేయుచుండుట" తటస్థించింది (మార్కు 5:11). "గనుక – ఆ పందులలో ప్రవేశించునట్లు మమ్మును వాటి యొద్దకు పంపుమని, ఆ దయ్యములు ఆయనను బతిమాలికొనెను" (12 వ.). ఈ వింతైన విన్నపాన్ని అవి ఎందుకు చేశాయి? పాతాళానికి వెలుపల దయ్యాలు పనిచేసేది బ్రతికియున్న వాటిద్వారానే కావచ్చు. వేడి రక్తపు దేహానికి వెలుపల రక్తం పీల్చే కీటకాలు బ్రతకవని నాకు జ్ఞాపకం వస్తుంది. అలాటి దేహం వాటికి లభించనప్పుడు, తగిన అతిథి వచ్చేవరకు అవి నిద్రావస్థలో ఉంటాయి. దేహపు కాక వాటికి తగిలినప్పుడు, దానిపై ఎగిరిపడి, రక్తం పీల్చే వాటిపని అవి జరిగిస్తాయి. దయ్యాలకు ఆలాటి కట్టుబాటు ఏదైనా ఉంటుందో ఏమో. ఏమైనా సరే, పందులలోనికి వెళ్లేలా అనుమతిని అవి కోరాయి. "యేసు వాటికి సెలవియ్యగా ఆ అపవిత్రాత్మలు వానిని విడిచి పందులలో ప్రవేశించెను" (13ఎ వ.).

దయ్యపు కార్యకలాపాలను చేయడానికి కనుక దయ్యాలు వేడుకున్నట్టయితే అందులో అవి పూర్తిగా నిరాశపడ్డాయి. ఎందుకంటే అవి తమ క్రొత్త పందుల్ని ఆశ్రయించగానే అవి వెర్రెత్తినట్టాడాయి. "ప్రవేశింపగా ఇంచుమించు రెండు వేల సంఖ్యగల ఆ మంద ప్రపాతమునుండి సముద్రపు దారిని వడిగా పరుగెత్తుకొని పోయి, సముద్రములో పడి ఊపిరి తిరుగక చచ్చెను" (13బి వ.). అది ఎంతటి ఘోరమైన దృశ్యము! అది ఎంతటి శబ్దము! పందులు పెంచే స్థలం నీవు ఎరిగియుంటే అవి ఎంత శబ్దం చేస్తాయో నీకు తెలిసియుంటుంది. నీ మెడ వెనుక నున్న వెంద్రుకలు నిక్కపొడుచుకునే విధంగా అవి శబ్దం చేస్తాయి.[13] అప్పుడు రెండు వేల పందులు చేయగల శబ్దాన్నీ దృశ్యాన్నీ ఊహించాడు. పర్వత భాగంలో ఉరుమువంటి శబ్దంతో, నీళ్లలోనికి పడిపోయాయ్.

ఈ భయానక దృశ్యాన్ని చూచినవారు పందులు మేపేవారే. ప్రక్కనున్న ఆ పట్టణ వాసుల కొరకు వారు పందులను మేపుతున్నారు.[14] ఆ "పందులు మేపుచున్నవారు పారిపోయి పట్టణములలోను గ్రామములలోను ఆ సంగతి తెలియజేసిరి" (14ఎ వ.). "జరిగినది చూచినవారు దయ్యములు పట్టిన వానికి కలిగిన స్థితియు పందుల సంగతియు ఊరివారికి" తెలిపారు (16 వ.).

> జనులు జరిగినది చూడ వెళ్లి యేసు నొద్దకు వచ్చి, సేన అను దయ్యము పట్టినవాడు బట్టలు ధరించుకొని, స్వస్థచిత్తుడై కూర్చుండుటయు చూచి భయపడిరి (15 వ.).

గతంలో ఉగ్రుడై ఉండే మనిషి యిప్పుడు నెమ్మదిగా "కూర్చుండి" యున్నాడు. వాడిక వస్త్రహీనుడు కాడు, "బట్టలు ధరించుకున్న" వాడైయున్నాడు. ఇక ఏ మాత్రము వెర్రిపట్టినవాడు కాడు, యిప్పుడు "స్వస్థచిత్తుడు." ప్రేమింపదగని వ్యక్తిని ప్రభువు చేరుకున్నాడు – అతని జీవితం సంపూర్ణంగా మారిపోయింది!

**ప్రభువు తలంపులు**

ప్రేమింపదగని వానిని ప్రభువు ఎలా సంధించగలిగాడు? ఆయన జనులను ప్రేమించినవాడు గనుక ఆయన దీన్ని చేయగలిగాడు అని ముందుగా ప్రస్తావించాను. ఇంకను దానితో కొన్ని సంగతులను చేర్చుతాను:

(1) ప్రజల అవసరతలకు ఆయన సున్నిత స్వభావంగలవాడైయున్నాడు. సహాయంచేసే అవకాశం కొరకు ఆయన నిరంతరం ఎదురు చూస్తాడు. దయ్యం పట్టినవాడు అలా అంతగా కన్పించలేదు. అతడు అవసరతలో ఉన్న ఆత్మ, గనుక అది ఆయనకు ఒక అవకాశం.

(2) అవసరతలో ఉన్న వ్యక్తితోనే ఆయన ప్రారంభింప నిశ్చయించుకున్నాడు. అతడు ఎక్కడ ఉంటే మంచిదనుకుంటాడో అక్కడనుండి కాదు. "నేను ముందు నిన్ను కడిగి, బట్టలేవైనా తొడిగిన తరువాత నీ దయ్యపు సమస్యను గూర్చి మాట్లాడతా"నని ఆయన అనడు. దానికి బదులు, ఆ మనిషి ఆకారాన్ని అలక్ష్యంచేసి, మొదట వానిలో నుండి దయ్యాలను వెళ్లగొట్టాడు. తరువాత, ఆ మనుష్యుడు వస్త్రములు ధరించి కూర్చుండినట్టు లేఖన భాగం చెప్పుతుంది. వారి జీవిత విధానాన్ని మార్చుకొనడానికి కొన్నిసార్లు సహాయపడి, ఆ తరువాత ప్రభువును గూర్చిన గ్రహింపుకు మనం జనులకు సహాయం చేస్తాం. ప్రజలెక్కడ ఉన్నారో అక్కడే మనం ఆరంభించాలి, వారెక్కడ ఉండాలని మనం కోరతామో అక్కడ నుండి కాదు.

(3) ఆ మనిషితో మాట్లాడడానికి అతని సమస్యలు తెలిసికొనడానికి ఆయన యిష్టపడ్డాడు. ఆయన కొన్నివేల దయ్యాల విన్నపాన్ని ఆయన ఆలకించాడు! ఆలకించడమనేది గ్రహించాలనే కోర్కెను ప్రదర్శిస్తుంది. ఆలకించడమనేది దాదాపు అంతరించిన కళయైయుంది, కాని – ఆలకించడం నిజంగా ఆలకించడం. "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని చెప్పడం కంటె తీసిపోయినదేమీ కాదు.

(4) ఆయన దేవుని శక్తిమీద ఆధారపడ నిష్టపడ్డాడు. మానవ మనోతత్వ శాస్త్రాన్నిబట్టి ఆ మనుష్యుని జీవితం మార్చబడలేదు. కాని దైవ శక్తి చేత మార్చబడింది. ప్రభువైన యేసుకున్న  అద్భుతశక్తి నీకు నాకు లేదు. కాని దేవుడు మనలను తన శక్తిచే బలపరచుతాడు. దేవుని వాక్యశక్తి మనకుంది (రోమా 1:16). దేవుని శక్తి మనలో కార్యసాధకమౌతుంది (ఎఫెసీ. 3:20). పరిమితియైన మన మూలాధారలపై కాక ఆయన శక్తిపై ఆధారపడ నేర్చుకుందాం.

## ఫలితాలు (15-20 వచనాలు)

ప్రేమింపదగని వానిని ప్రభువు సంధించినందువలన వచ్చిన ఫలితమేమి?

**ఆ మనిషి మార్పునొందాడు**

కొన్ని ఫలితాలు మనం యింతకుముందే చూచాం. ఉదాహరణకు, ఒక జీవితం సంపూర్ణంగా మార్పు పొందింది. ప్రభువైన యేసును అతడు కలిసికొనక ముందు వెనుకల జరిగిన మార్పుకు బహు గొప్ప తారతమ్యముంది.

**తాకబడని మనుష్యులు**

గతంలో సూచించినట్లు, జరిగినదానితో కొందరు ఆనందించలేదు. సాటి మానవుడు ఆపదలోనుండి తప్పింపబడ్డాడన్న మహా ఆనందానికి బదులు, "వారు భయపడ్డారు" (15బి వ). ఇంకా ఎక్కువ పందులను కోల్పోతామేమోనని భయపడ్డారేమో. మనుష్యులకంటె పందులే వారికి ముఖ్యమైయున్నట్టుగా కన్పిస్తుంది. పందులు ఆత్మలకంటె ప్రాముఖ్యమనడం శోచనీయం. విశ్వాసంకంటె పందిమాంసం వారికి ఎక్కువగా తోచినట్టుంది.

"తమ ప్రాంతములు విడిచిపొమ్మని వారాయనను బతిమాలసాగిరి." (17 వ.). ఆయన అక్కడ నిలిచియుండి అపవాదిచేత పీడింపబడినవారిని బాగుచేయుమని వారాయనను కోరలేదు. మరోవిధంగా చెప్పాలంటే, "వెళ్లిపో"మ్మని వారన్నారు!

వారేమి కోరారో ప్రభువు అదే చేశాడు. అంతకంటే ఎక్కువ వినాశకరమైన కోర్కెను వారేమీ కోరలేదు. అయితే క్రీస్తు వారి విన్నపాన్ని ఆమోదించాడు. ఆయన ఎక్కడ కోరబడలేదు ఆయన అక్కడ ఉండలేదు. మరియు దేవుని మార్గాన్ని ఆయన ఎవరి మీదను బలవంతంగా రుద్దలేదు. మనం కూడా అలా చేయకూడదు. వాక్యం నుండి మనం ఏమి చెప్పగలమో దాన్ని చెప్పి, వెళ్లిపొమ్మని ప్రజలే అంటే, మనం వెళ్లిపోదాం.

**బోధింపబడిన ప్రాంతం**

చివరి ఫలితం ప్రస్తావించబడవలసి యుంది: సంధించడం సంధించడాన్ని పుట్టిస్తుంది. మిగిలిన కథను ఆలకించు:

> ఆయన దోనె యెక్కినప్పుడు, దయ్యము పట్టినవాడు ఆయన యొద్దకు తన్నుండనిమ్మని ఆయనను బతిమాలుకొనెను గాని ఆయన వానికి సెలవియ్యక–నీవు నీ యింటివారి యొద్దకు వెళ్లి, ప్రభువు నీయందు కనికరపడి, నీకు చేసిన కార్యములన్నిటిని వారికి తెలియజెప్పుమనెను. వాడు వెళ్లి, యేసు తనకు చేసినవన్నియు దెకపొలిలో ప్రకటింప నారంభింపగా అందరు ఆశ్చర్యపడిరి (18–20 వచనాలు).

"నీ జనులున్న నీ యింటికి వెళ్లి – నీ స్నేహితుల యొద్దకు, కుటుంబం వద్దకు, పొరుగువారి యొద్దకు – ఆయన నీయందు ఎట్లు కనికరం చూపాడో ఆయన నీకు ఏ గొప్ప కార్యాలను చేశాడో యితరులకు చెప్పు" అని ప్రభువు మనతోకూడ అంటారు. కొందరు దీనికి ఆక్షేపణ తెలుపవచ్చు. సంఘ సభ్యులుకాని సన్నిహిత స్నేహితులు నా కెవ్వరు లేరు. అప్పుడు కొందరిని కనుక్కోటానికి ప్రయత్నించు. నీ పరిసరంలో స్నేహితుడుగా ఉండ ప్రయత్నించు. నీ పనిలో లేదా నీ పాఠశాలలో నీవు ఆ పనిచేయి. అప్పుడు నీవు వాక్యాన్ని పంచుకోగలవు. ఒక భిక్షగాడు ఆహారం ఎక్కడ దొరుకుతుందో మరొక భిక్షగానికి చెప్పేది సువార్త చేయడమని ఒకరన్నారు. మన లేఖన భాగంలోనైతే, విశ్రాంతి ఎక్కడ లభిస్తుందో బాధింపబడిన ఒకడు బాధింపబడిన మరియొకనికి తెలియజేయడం సువార్త ప్రకటన అని తెలుపుతుంది.

## ముగింపు

చార్లెస్ హార్జ్ కొన్ని సార్లు 18 అంగుళాల రూళ్లకర్రను ప్రసంగవేదిక దగ్గరకు తెస్తుంటాడు. దాని పైకెత్తి చూపి, దాని పొడవును తెలిపి, "కొందరు క్రైస్తవులు పరలోకాన్ని యింతలో పోగొట్టుకుంటారని" అంటాడు. రూలర్‌ను తన చేత పట్టుకొని మరొక కొనను తన (గుండెమీద) చాతిమీద పెట్టుకొని "హృదయానికి తలకు యింత దూరముంటుం దని" అతడంటాడు.[15]

ఇతరులను మనం సంధించాలని మన మనస్సులో ఉన్నా– ప్రేమకు అపాత్రులను సహింతము – వారి అవసరతలో సహాయపడడం – సువార్తను పంచుకొనడం అనేవి ఆచరణలో లేకయే పోవచ్చు. అదే సమయంలో, సందేశం మన హృదయాలను ఎన్నడూ తాకపోవచ్చు. ఇతరులను సంధించడం అనే ఆలోచన మనకు ఎన్నడూ కలుగకపోవచ్చు: మన కార్యకలాపాలను తిరిగి ఆలోచించుకొనవలసి యుంటుంది, మన భయాలను అధిగమించియుంటుంది – మనం చేయవలసిన దానిని చేయకుండ ఆటంకపరచేది ఏదో దానిని మనం తొలిగించుకోవాలి. మనలో కొందరు "పరలోకాన్ని 18 అంగుళాలలో పోగొట్టుకునే అవకాశముంది."[16]

ముగించడానికి ముందుగా, నేను ఈ పాఠాన్ని ఆచరణయోగ్యంగాను సాధ్యమయ్యే రూపంగాను చేయాలను కుంటున్నాను. యేసు నీ జీవితాన్ని తాకాలనుకుంటున్నాడు. అయితే గెరాసేను దేశవాసులపై ఆయన తనును తాను బలవంతం చేసికోన్నట్టే, నిన్ను కూడా ఆయన బలవంతం చేయడు. ఆయన నిన్ను బాప్తిస్మపు నీటిలోనికి నెట్టడు (మార్కు 16:15, 16 చూడు). తప్పును ఒప్పుకునేలా ఆయన నీ చేతిని మెలితిప్పి నిన్ను పునరుద్ధరించడు (యాకోబు 5:16). ఆయనను నీవు నీ జీవితంలోనికి ఆహ్వానించాలి, ఆయన పాదములమీద పడి విధేయత చూపించాలి. నీవు లోబడవలసియుంటే, యిప్పుడే దాన్ని జరిగించు.

---

సూచనలు

[1]*Sermons for Today*, vol. 2 (Abilene, Tex.: Biblical Research Press, 1981), 134-41. Prentice Meador, Jr. ప్రసంగాల నుండి తీయ్యబడింది. [2]ఆయన సంధించిన యితరులను నీవు ఉదాహరణలుగా తీసికోవచ్చు: అపొస్తలులు, పదిమంది కుష్ఠరోగులు, బావియొద్ద స్త్రీ, ధనవంతుడైన యౌవనుడు, జెక్కయ, సిలువమీద దొంగ, వగైరాలు. [3]మనం ఆయన శరీరంలోని అవయవములమై యుండాలి (రోమా 12:5). [4]దయ్యం పట్టిన వానిని గూర్చి ఒకటి రెండు మాటలు నీవు చెప్పవచ్చు. "క్రీస్తు జీవితం, భాగం 2లో" "అధికారము గలవానివలె" అనే పాఠంలో నీవు ఈ చర్చను చూడవచ్చు. "దయ్యములు: దురాత్మలు" అనే పాఠమును "కార్యగ్రంథం భాగం 2లో" చూడు. [5]అది సంపూర్ణంగా చీకటి కాకపోవచ్చు. లేకుంటే ఆ మనుష్యుడు వారిని దూరం నుండి చూడగలిగేవాడు కాడు (మార్కు 5:6). అది ప్రొద్దు గుంకి ఉండవచ్చు. లేకుంటే, చంద్రుడు బాగా కాంతిగా ఉండియుండవచ్చు. [6]Joe Schubert "Overcoming Fear," *Preacher's Periodical* (December 1983): 27. [7]"సమానులుగా ఉండడం" అంటే "పొరుగువారి కంటె సంపన్న స్థితిలో కనబడుటకు ప్రయత్నించుట" [8]సమాజంలో సమస్య ఏర్పడినప్పుడు, "దీనిని పరిష్కరించుటకు నూతనమైన ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రారంభించుదాం" అని సలహా యివ్వడం. వ్యక్తిగత బాధ్యతను కనికరించి అలా అంటాం. నీ ప్రాంతములోని సన్నివేశాన్ని ఉపయోగించు. [9]"కూలికి పనిచేయించుకొను" పద్ధతిని సమస్యగల

సంస్కారానికి ఉపయోగిస్తాం. “మనకు మన పనిని చేసి పెట్టుటకు సువార్తికుని కూలికి పెట్టుకుందాం” అనే మనస్తత్వాన్ని కలిగియుంటాం. మీకు తెలిసినంతవరకు కూలివాడు మరొకరి పనిని తనకొరకు చేయడు. ప్రతి వారు వారి వారి పనులు చేసుకోవాలి. [10]దయ్యములు వాని వదలి వెళ్లిన తరువాత “స్వస్థచిత్తుడై” యున్నట్టు మార్కు 5:15 అంటుంది.

[11]గ్రీకులో *abusson* అని ఉంది అంటే “పాతాళం”. [12]“పాపము యొక్క స్వనాశన స్వభావం”, ప్రకటన 5లో (ఆంగ్లంలో) “పాతాళాన్ని” గూర్చిన చర్చను చూడు. [13]పందుల శబ్దాన్ని సినిమా రంగం వారు ప్రయోగిస్తారు. [14]అమెరికాలో పందులను దొడ్డిలో పెంచుతారు. [15]“హృదయము” అని బైబిల్లో మాట్లాడింది గుండె కాదు. అయినా ఉదాహరణ సమంజసంగానే ఉంటుంది. [16]ఈ సమయంలో, నేను స్థానిక సంఘం ఎదుట కొన్ని సవ్వాళ్లను నిలుపుతాను – యితరులను సంధించుటలో సమయము, స్థలము, పరిస్థితిని సూచిస్తూ అవకాశాన్ని గూర్చి తెలుపుతాను.